



# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

04 అక్టోబర్,2024 శుక్రవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


### ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వేను

# పక్కాగా జరిపించాలి



**భువనగిరి–నవభూమి :** ఫ్యామిలీ డిజిటల్ కార్డుల ప్రయోగాత్మక సర్వేను పకగా జరిపించాలని కలెక్టర్ హనుమంతు కె.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ నెల 3నుంచి నిర్వహించే ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వేపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతకుమారి మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌తోపాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం ఈ నెల 3నుంచి పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టనున్న ప్రయోగాత్మక సర్వేను పకాగా జరిపించాలన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే, నగరాలు, పట్టణ ప్రాంతాల విస్తరణకు ప్రతిపాదనలు, భూముల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తుల సత్వర పరిషారం, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపు కోసం లబ్ధిదారుల ఎంపిక చేయాలని సూచించారు.డిజిటల్ కార్డుల జారీకి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రెండు గ్రామాల్లో ప్రయోగాత్మక సర్వే నిర్వహించాలని ఆదేశించారు. అర్బన్ నియోజకవర్గాల్లో రెండు వార్డులు/ డివిజన్లను ఎంపిక చేయాలన్నారు. ఇంటింటి పరిశీలన చేపట్టి ప్రతి కుటుంబం వివరాలను సమగ్రంగా పరిశీలించాలని, ఈ నెల 8నాటికి సర్వేను పూర్తి చేయాలని సూచించారు. 9న స్రూట్నీ జరిపి 10న సమగ్ర నివేదిక పంపించాలని మార్గనిర్దేశం చేశారు. ఏ ఒక కుటుంబం తప్పిపోకుండా సర్వేను పకడ్బందీగా జరిపించాలని, ఆర్డీఓ, జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించి క్షేత్రస్థాయిలో సర్వే తీరును నిశితంగా పరిశీలన చేయాలని ఆదేశించారు.సర్వే సందర్భంగా ఫ్యామిలీ ఫొటోను సేకరించడం తప్పనిసరి కాదని, ఫొటో కోసం ఎవరినీ ఒత్తిడి చేయరాదని స్పష్టం చేశారు. రోజూ ఒకో బృందం 30 నుంచి 40 కుటుంబాల సర్వేను పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకుని, గడువులోపు పూర్తి చేయించాలని అన్నారు. సర్వే తీరును పరిశీలించేందుకు జిల్లాకు ఒక స్పెషల్ ఆఫీసర్ రాష్ట్ర స్థాయి అధికారులు పర్యటిస్తారని తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సత్వరమే పరిషరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లను దసరా కానుకగా అందించేందుకు లబ్ధిదారుల ఎంపికకు విధివిధానాలను సిద్ధం చేయాలని ఆదేశించారు.ధాన్యం సేకరణ కోసం కొనుగోలు కేంద్రాలను విరివిగా ఏర్పాటు చేయాలన్నారు. సన్న రకం, దొడ్డు ధాన్యానికి వేర్వేరుగా కేంద్రాలను నెలకొల్పాలని, ఈ నెల 15నాటికి ప్రతి మండలంలో కనీసం ఒక కొనుగోలు కేంద్రాన్ని తప్పనిసరిగా ప్రారంభించాలని ఆదేశించారు. సన్న ధాన్యానికి రూ.500 బోనస్ వర్తింపజేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు గంగాధర్, బెన్‌షాలోమ్, జిల్లా రెవెన్యూ అధికారులు అమరేందర్, శేఖర్‌రెడ్డి, డీపీఓ సునంద, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### మిర్యాలగూడ నియోజకవర్గంలో వైద్య సేవలు

# మెరుగుకు చర్యలు తీసుకోవాలి



◆ మంత్రిని కోరిన బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 3:–** మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని గిరిజన, మారుమూల గ్రామాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదరం రాజనర్సింహను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. గురువారం హైదరాబాద్లో జరిగిన జి – స్పార్క్ – 2024 సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ పాల్గొని మంత్రికి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది, మందులు సరిపోను మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అదనపు భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని, నిర్మాణ పనులను పూర్తి చేయాలని కోరారు.




# సమాజ మార్గదర్శకుడు మహాత్మాగాంధీ



**చిట్యాల్–నవభూమి :** దేశం కోసం త న జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు మహాత్మాగాంధీ సమాజానికి మార్గదర్శకుడని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆకాంక్షించా రు. గాంధీ జయంతిని పురస్కరించుకుని నల్లగొండ చిట్యాల మండలం పెద్దకాపర్తి శివారులో రహదారి పక్కన ఉన్న గాంధీ గుడిలో బుధవారం జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతి?థిగా సుఖేందర్‌రెడ్డి హాజరు కాగా గాం?ధీ గుడి ట్రస్టీ సీత, సభ్యులు, పురోహితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. గర్భగుడిలో గాంధీ విగ్రహానికి ప్రత్యేక పూజల్లో చైర్మన్, మాజీ సీఎం కేసీఆర్ బావమరిది జోగినపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. గాం ??ధీ గుడి నిర్మించి పదేళ్లయిన సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఏపీలోని పల్నాడు జిల్లాకు చెందిన భక్తులు బహూకరించిన వెండి కిరీటాన్ని గర్భగుడిలోని గాంధీ విగ్రహానికి ధారణ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ అహింసావాదంతో ప్రజాస్వామ్యాన్ని తీసుకురావడంలో కీలక భూమిక పోషించిన మహనీయుడు గాంధీ స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చారన్నా రు. గాంధీ దేశానికే కాదు ప్రపంచానికే మార్గదర్శకుడు అన్నారు. హైదరాబాద్–విజయవాడ రహదా రి మార్గంలో గాంధీ గుడిని నిర్మించడంతో భక్తులు పెద్దఎత్తున దర్శించుకునే అవకాశాన్ని కల్పించిన ట్రస్టు సభ్యులను అభినందించాల్సిందేనన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందిమళ్ళ శిశుపాల్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం, తేరటుపల్లి హనుమంతు, వనమా వెంకటేశ్వర్లు, మేడిశెట్టి శ్రవణ్, రంగా వెంకటేశ్వర్లు, ముద్దసాని రమణారెడ్డి, నీలకంఠం లింంగస్వామి, ఏదుళ్ళ అజిత్‌రెడ్డి, కలకుంట్ల రవి, ఏళ్ళ చంద్రశేఖర్, కోనేటి యాదగిరి, పల్లపు బుద్ధుడు, పోలగోని స్వామి, జన్నపాల శ్రీను, గాంధీ గుడి సిబ్బంది పాల్గొన్నారు.స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం గాంధీ కృషి నల్లగొండ టౌన్: సమాజంలో ప్రతిఒక్కరూ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు కలిగి ఉన్నప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చినట్లని, అందుకోసమే గాంధీ మహాత్ముడు కృషి చేశారని ప్రిన్సిపల్ సెషన్స్ జిల్లా జడ్జి ఎం.నాగరాజు అన్నారు. గాంధీ జయంతి, ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా జైలులో ఏర్పాటు చేసిన ఖైదీల సంక్షేమ దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడును వదిలి మంచిమార్గంలో పయనించడానికి ప్రతిఒక్కరూ సమాజానికి అనుగుణంగా ఉండాలన్నారు. కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ తప్పులు అందరూ చే స్తారని, చేసిన తప్పును పశ్చాత్తాపంతో సరిదిద్దుకొా ని, తిరిగి చేయకుండా ఉండాలన్నారు. జిల్లా జైల్ సూపరింటెండెంట్ ప్రమోద్ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో 12వ బెటాలియన్ కమాండెంట్ సత్య శ్రీనివాసరావు,జిల్లా జైలర్ బాలకృష్ణ, ఇన్‌చార్జీ ఆర్డీవో శ్రీదేవి, తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.నల్లగొండ క్రైం: సత్యాగ్రహమే ఆయుధంగా, అహింసామార్గంలో పోరాడి భారత దేశానికి స్వాతంత్ర్యం అందించిన మహనీయుడు మహాత్మాగాంధీజీ అని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు నాయక్, ఏవో శ్రీనివాస్, ఎస్‌బీ డీఎస్పీ రమేష్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్ పాల్గొన్నారు.బాపూజీ ఆశయాలకోసం కలిసి పని చేద్దాం : కలెక్టర్ గ్రామ స్వరాజ్యానికై కలలుగన్న బాపూజీ ఆశలు, ఆశయాలను నిజం చేసే విధంగా కలి సి పని చేద్దామని కలెక్టర్ సి.నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లాకేంద్రంలోని రామగిరిలో గల గాంధీ మహాత్ముడి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంగ్లేయుల పా లన నుంచి అహింసాయుత మార్గంలో సత్యాగ్రహం ద్వారా దేశానికి స్వాతంత్రాన్ని తీసుకొచ్చిన ఘనత గాంధీకే దక్కిందన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జ్జీ ఆర్డీవో శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## యాద్గారుపల్లిలో శరన్నవరాత్రులు ప్రారంభం





**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 3** :మిర్యాలగూడ మండలం యాద్గారిపల్లి గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి శరన్నవ్రత మహోత్సవములు 24వ వార్షికోత్సవం గ్రామ ప్రజలు, పెద్దల సమక్షంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కర్త బంటు వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు గాయం ఉపేందర్రెడ్డి మాట్లాడుతూ స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సర మన గ్రామం పాడి పంట పశు శశివులతో ఆయురారోగ్యాలతో దానా కనక వస్తువు వాహనాలతో హత్య ఐశ్వర్యాలతో తులతూగుతూ అమ్మవారి అనుగ్రహంతో జనులందరూ సుఖశాంతులతో జీవించాలని శ్రీ దుర్గా నవరాత్రి పూజ సందర్భంగా వారన్నారు. ముందుగా గ్రామ పెద్దల సమక్షంలో అమ్మవారి జండా ఆవిష్కరణ జరుపుకుని పూజా కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ దేవాలయానికి అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారు కృపకు పాత్రులు కావాల్సిందిగా వారన్నారు. కార్యక్రమంలో యాద్గార్ పల్లి మాజీ ఎంపీటీసీ గాయం రజిత, ఘర్ని కరుణాకర్ రెడ్డి, గుంటి శీను, గుంటు గోపి, గుంటి సాయన్న, కంచర్ల దీపు, కంచర్ల సిద్దు, బంటు రామచంద్రా, జొన్నలగడ్డ రాజశేఖర్రెడ్డి, కోటి, ఎడ్ల సురేషు, బంటు దేవి వరప్రసాద్, బంటు రేణుక, గార్లపాడు శ్రీరామ్ రెడ్డి, గంట మన్నెమ్మ, గార్లపాటి రమేష్ రెడ్డి, పగిళ్ల కాశిరాం చిలకల సైదులు, కొండేటి వెంకన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సంగెం డైరీ కూలీ మృతదేహం లభ్యం

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 3** :ఎపి రాష్ట్రం బాపట్ల జిల్లా చిన్న గంజాం గ్రామానికి చెందిన షేక్ ఉస్మాన్ అనే వ్యక్తి గత వారం రోజుల క్రితం తుంగపాడు శివారులోని సంగెం డైరీ వద్ద కూలీ పనుల గురించి వచ్చి మిగతా వారి గ్రామస్తులు నలుగురితో పాటు ఉంటూ, డ్రైనేజి నీళ్ళ ట్యాంక్ నిర్మాణాలు చేస్తూ అక్కడే షెల్టర్ లో ఉంటున్నారు. మృతుడు మద్యానికి బానిస అయి బాగా మద్య%శీ% సేవించే వాడని గత 4 రోజుల నుండి బాగా తాగుతూ భోజనం చేయకుండా ఉంటున్నాడు. ఈ నెల 2న ఉదయం సుమారు 9 గంటలకు తిరిగి ఇంటికి వెళ్తున్నానని తోటి వాళ్ళతో చెప్పేసి డైరీ ప్రాంగణం నుండి వెళ్ళిపోయాడు. గురువారం మధ్యాహ్నం సుమారు 12 గంటలకు సామ్యాతండాకు చెందిన సురేశ్ అను వ్యక్తి సామ్యా తండాకు పోవు రోడ్డు దగ్గరలో బీడు భూమిలో మధ్యం క్వార్టర్ బాటిల్, చెప్పులు ప్రక్కన పెట్టి మృతుడు ఉస్మాన్ అలీ చనిపోయి ఉండగా చూసి మిగితా కూలీలకు తెలపగా వారందరూ వెళ్ళి చూసి వచ్చి, చుండి సురేశ్ అని తోటి కూలీ అతని గ్రామస్తుడు ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు పరచి, శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడికి ఇద్దరు కొడుకులు బాష, సల్మాన్, భార్య మోహ్రీన్ కలరు. కానీ వీరు గత 2 సంవత్సరాల క్రితం భర్త నుండి వెళ్లిపోయి వేరే ఉంటున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పి. లోకేష్ తెలిపారు.



# ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

- దుర్గా కమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో పూజలు నిర్వహిస్తున్న సభ్యులు
- మార్కండేయ స్వామి దేవాలయంలో కుంకుమార్చనలో పాల్గొన్న మహిళ భక్తులు







**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 03 :** భూదాన్ పోచంపల్లి మండల పట్టణ వ్యాప్తంగా దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక మార్కండేయ స్వామి దేవాలయం, మధ్యలమదేవి ఆలయాలలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి మహిళా భక్తుల కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాగా పురపాలక కేంద్రంలోనిశ్రీ దుర్గా కమిటీ 33వ శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా దుర్గ దేవి ఉత్సవాలను ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని ఊరేగింపుగా స్థానిక మార్కండేయ స్వామి దేవాలయం నుండి తీసుకొచ్చి మండపంలో ప్రతిష్టించారు. అనంతరం బాలా త్రిపుర దేవి అలంకరణలో అమ్మవారిని సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, మార్కండేయ స్వామి దేవాలయం చైర్మన్ సీతా సత్యనారాయణ, దుర్గా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గుత్తికొండ మురళి, మద్దులమ్మ దేవి ఆలయ అధ్యక్షుడు సురపల్లి రాము, దుర్గా ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు భోగ స్వామి, సీత వెంకటేష్, గౌరవ సభ్యులు భోగ చంద్రశేఖర్, సూరపల్లి ధనంజయ, దోర్నాల మధుసూదన్, పొట్టబత్తిని బాల నరసింహ, బేతి మధుసూదన్, కొండ శ్రీనివాస్, కమిటీ ఉపాధ్యక్షులు కేమ నరసింహ, గుండు ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి దోర్నాల భావన ఋషి, కోశాధికారి పొట్ట బత్తిని సురేష్ కుమార్, సహాయ కార్యదర్శి లు వేముల శ్రీనివాస్,కుడికాల రాజ్ కుమార్,సహాయ కోశాధికారి ఎర్వ్వ విగ్నేష్, సభ్యులు సూరపల్లి సుధాకర్, బిల్లా రాము, కేమ విష్ణు, రవ్వ నవీన్ ,గుర్రం వెంకటేష్ ,కర్నాటి గణేష్, అంబటి సాయినాథ్, నిఖిల్, తదితరులు ఉన్నారు.

# ఎంగిలి పూల సంబురం

**రామగిరి–నవభూమి :** ఊరూ వాడా బతుకమ్మ పండుగ ప్రారంభమైంది. నిండు అమావాస్య నాడు నెలవంక నేలకు దిగి ఆడబిడ్డల నెత్తిన పొడిచినట్టు వెలుగు పూల సంబురం వెల్లివిరిసింది. బుధవారం ఎంగిలిపూల బతుకమ్మతో తొమ్మిది రోజుల పూల జాతరకు ఆడబిడ్డలు ఘనంగా స్వాగతం పలికారు. పొద్దుగాల నుంచే తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఒక్క చోటకు చేర్చి.. 'ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ.. ఏమేమి కాయొప్పునే గౌరమ్మ' అంటూ అమ్మను ఆరాధించారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో%ౌ% అంటూ పదం కలుపుతూ, పాదం కదుపుతూ సంబురం చేశారు. ఊరూవాడ ఉయ్యాల పాటలతో హోరెత్తించి ప్రకృతి వేడుకకు పట్టం గట్టారు. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రాల్లో మైదానాల్లో, కాలనీల్లో అంగరంగ వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ ఆడారు.పిల్లలు, పెద్దవాళ్లు కలిసి సంతోషం పంచుకున్నారు. రెండో భద్రాద్రి పేరున్న నల్లగొండ రామగిరిలోని సీతారామచంద్రస్వామి దేవాలయం ఆవరణ బతుకమ్మలతో తరలివచ్చిన మహిళలతో కిక్కిరిసింది.ఆలయ ప్రధాన అర్చకులు శఠగోపాలాచార్యులు ముందుగా వెంపని చెట్టు, బతుకమ్మలకు పూజలు చేశారు. అనంతరం మహిళలు బతుకమ్మ ఉత్సవాలను ప్రారంభించారు. గంటల తరబడి ఆడి పాడి వాయినాలు, ప్రసాదం ఇచ్చిపుచ్చుకున్నారు. అనంతరం బతుకమ్మలకు గంగమ్మ ఒడికి చేర్చారు. రెండోరోజు గురువారం అటుకుల బతుకమ్మ ఆడనున్నారు.



# ఊరటనిచ్చిన వాన

**సూర్యాపేట–నవభూమి :** కొద్దిరోజుల నుంచి భానుడి భగభగతో అల్లాడి పోతున్న ప్రజలు బుధవారం సాయంత్రం కురిసిన వర్షంతో ఉపిరి పీల్చుకున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వారం నుంచి దాదాపు 40 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండగా.. ఎండ వేడి, ఉక్కపోతకు జనం తీవ్ర అవస్థ పడ్డారు. వానకాలమైనా వాతావరణ పరిస్థితులు అలా లేకపోవడంతో ఎప్పుడు వర్షం వస్తుం దా అని ఎదురుచూశారు. బుధవారం నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో వర్షం పడడంతో కొంత ఊరట పొందారు. తిరుమలగిరి మండలంలో 6 సెంటీమీటర్లు, నడిగూడెం, సూర్యాపేటలో 4, అనంతగిరి, నాగారంలో 2, మద్దిరాల, ఆత్మకూర్.ఎస్ మండలంలో ఒక్క సెంటీమీటరు చొప్పున వర్షపాతం నమోదైంది. చివ్వెంల, నూతనకల్, జాజిరెడ్డిగూడెంలో సెంటీమీటరులోపు వర్షం పడింది..



## రుద్రారంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టును పరిశీలించిన సబ్ కలెక్టర్ అమిత్






**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్, 3 :** మిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పైలట్ సర్వే ను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ గురువారం పరిశీలించారు. సర్వే ఎలా చేస్తున్నారని టీమ్ లీడర్లను అడిగి తెలుసుకున్నారు. ఎంపిడిఒ శేషగిరిశర్మ, ఎంపిఒరమేష్ లు మాట్లాడుతూ మరణించిన వారిని, వివాహితలను వారి కుటుంబ సభ్యుల నుండి వారి సమాచారం మేరకు తొలగిస్తున్నట్లు తెలిపారు. పెళ్లయిన కోడలు వారి పిల్లలను కార్డు యందు యాడ్ చేస్తున్నామన్నారు. బృందం సభ్యుల హాజరు తీసుకున్నారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ఇళ్లను సర్వే చేయాలన్నారు. ఐదు రోజులలో సర్వే పూర్తి చేయాలని కోరారు. కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు నెంబరు పుట్టిన తేది ఫోన్ నంబరు వ్రాయాలని కోరారు. రుద్రారం గ్రామపంచాయతీ ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ సర్వే ఈరోజు ఉదయం ప్రారంభించారు. 188 కార్డులు ఉన్నాయి. మొదటి టీం అధికారిగా ఎంపీడిఓ ఎం.శేషగిరిశర్మ, సీనియర్ అసిస్టెంట్ జమీల్ పాషా, జూనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్ సభ్యులుగా పంచాయతీ కార్యదర్శి సైదులు, రెండో టీంకు మండల పంచాయతీ అధికారి మాతంగి రమేష్, రెండవ టీం అధికారి వారి టీం సభ్యులు సీనియర్ అసిస్టెంట్ షహబాద్, జూనియర్ అసిస్టెంట్ తిరుమలేష్, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ లు ప్రతి ఇంటికి వెళ్లి డాటా సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమం గురువారం నుండి ఐదు రోజులలో పూర్తి చేస్తామని తెలిపారు. ప్రతి కుటుంబ సభ్యులు వారి పుట్టిన తేది వయస్సు ఆధార్ కార్డు ఫోన్ నంబరు అధికారులకు తెలియజేయాలన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు కుటుంబ యజమానురాలు మహిళల పేరున జారీ చేయబడుతుందని తెలిపారు. కుటుంబ సభ్యులు ఫోటో దిగాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు ఉన్నారు.

## టూ టౌన్‌లో ట్రాఫిక్ నియంత్రణ

**మిర్యాలగూడ అక్టోబర్ 3**:–మిర్యాలగూడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి. నాగార్జున, ట్రాఫిక్ సిబ్బంది, టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్ లో తోపుడు బండ్లతో రోడ్లన్నీ సగం వరకు ఆక్రమణలతో నిండిపోవడంతో వాహనదారులు, పాదాచారులు రోడ్డుపై వెళ్లడానికి వీలులేకుండా ఉంటుందని దృష్టికి రావడంతో గురువారం స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తున్న తోపుడు బండ్లను పక్కకు జరిపించారు. ముఖ్యంగా దుకాణాల ముందు ఇష్టారీతిన వాహనాలు నిలిపి ఉంచడంతోనే ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలిసింది. దుకాణదారులకు ఒకటికి రెండుసార్లు హెచ్చరించి పద్ధతి మార్చుకోకుంటే కేసులు నమోదు చేస్తామన్నారు. సాగర్ రోడ్ లో ఆటోలు ఇష్టారీతిన నిలపడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని మా దృష్టికి వచ్చినదని, ఆటొలు కూడా క్రమపద్ధతిలో తిరగనీ యడల చర్యలు తీసుకుంటామన్నారు.



# ప్రతి ఫ్యామిలీకి డిజిటల్ కార్డు

**నీలగిరి–నవభూమి :** ప్రతి ఒక్కరికీ గుర్తింపు కోసం ఆధార్ కార్డు ఉన్నట్టే ప్రతి కుటుంబానికీ ఒక డిజిటల్ కార్డు ఉండాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణకు సిద్ధమైంది. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక మున్సిపల్ వార్డు, ఒక చిన్న గ్రామ పంచాయతీలో సర్వే చేసేందుకు నిర్ణయించింది. కుటుంబ డిజిటల్ కార్డు జారీ కోసం జిల్లాలో 12 ప్రాంతాలను పైలెట్ ప్రాజెక్టుకు ఎంపిక చేసింది.వివరాల సేకరణకు 155 మంది సిబ్బందితో 36 బృందాలను ఏర్పాటు చేసింది. ప్రతి బృందంలో ఆయా ఇండ్లను బట్టి నలుగురు నుంచి ఆరుగురు సభ్యులు, ఒక ఫొటోగ్రాఫర్ ఉంటారు. ప్రతి టీమ్‌కు ఒక తాసీల్దార్, ఎంపీడీఓ, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్, మండల స్థాయిలో అందుబాటును బట్టి మండల అధికారులు, ఒక ఫొటోగ్రాఫర్‌ను కేటాయించారు. వీరు రోజూ ఒక్కో బృందం 30 కుటుంబాల చొప్పున 5 రోజులపాటు 150 ఇండ్లకు వెళ్తుంది.మొత్తం 5,400 కుటుంబాల వివరాలను సేకరిస్తారు. ఆ వివరాలు నమోదు చేయడమే గాక మార్పులు చేర్పులకు అవకాశం ఇస్తారు. కుటుంబ సభ్యులందరూ సమ్మతం తెలిపిన తర్వాతే కార్డు కోసం ఫొటో తీసుకుంటారు. సర్వే పర్యవేక్షణకు ఆరుగురు అధికారులను నియమించారు. గురువారం ఉదయం 9 గంటలకు సర్వేను ప్రారంభించి ఐదు రోజుల్లో పూర్తి చేయనున్నారు. ఈ నెల 7లోపు వివరాలను సమర్పించనున్నారు.సర్వే చేయడానికి ముందుగానే ఆయా బృందాలకు బేస్ డేటాను ఇస్తారు. కుటుంబ డిజిటల్ కార్డు కోసం ప్రజలు వారి ఆధార్ కార్డు సహా సర్వే బృందాలకు అందుబాటులో ఉండి వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఆధార్ లేకుంటే ఇతర ఏదైనా గుర్తింపు కార్డు ఇస్తే సరిపోతుంది. ఒక వ్యక్తి రెండు కుటుంబాల్లో సభ్యులుగా ఉండకూడదని అధికారులు చెప్తున్నారు. సర్వే అనంతరం కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ ఒక ఐడీ నెంబర్‌తో కార్డు ఇవ్వనున్నారు.ఏమిటీ డిజిటల్ కార్డు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు వివిధ రకాల గుర్తింపు కార్డులున్నాయి. ఆరోగ్యశ్రీ, రేషన్‌కార్డు ఇలా అన్నీ వివరాలను కలిసి ఒక్కటే డిజిటల్ కార్డు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రేషన్ కార్డు, పింఛన్లు, స్వయం సహాయక సంఘాల రుణాల, రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, కంటి వెలుగు తదితర వివరాల డేటా ఇప్పటికే ప్రభుత్వం వద్ద ఉన్నందున వాటిని నిర్ధారించుకుంటారు. కుటుంబంలో ఎవరైనా మరణించి ఉంటే వారి పేర్లు తొలగిస్తారు. ఇటీవల పుట్టిన పిల్లల వివరాలు నమోదు చేస్తారు.

# నీళ్ల కోసం నిరీక్షణ

**యాదగిరిగుట్ట–నవభూమి :** కరువు నేలల్లో జల సిరులు పారించాల్సిన అశ్వరావుపల్లి కాల్వ పనులపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నది. ఆలేరు నియోజకవర్గంలోని 15వేల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందించాలనే ఉద్దేశంలో కేసీఆర్ సర్కారులో అశ్వరావుపల్లి ప్రధాన కుడి కాల్వ పనులు చేపట్టగా, అప్పుడే 80 శాతం మేర పూర్తయ్యాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.138 కోట్ల నిధులను మంజూరు చేసి 35.275 కిలోమీటర్ల మేర కాల్వ ఆధునీకరణ, కొత్త పనులు, కాల్వ కట్ట పటిష్టత, కట్ట విస్తరణ, లైనింగ్, స్ట్రక్చర్లు, పూడిక తొలగింపు పనులు చేపట్టింది.పలుచోట్ల రోడ్లు దాటేందుకు వీలుగా స్ట్రక్చర్ల నిర్మాణం, కెనాల్ క్రాసింగ్ పనులు చేసింది. మిగతా 20 శాతం పనులు పూర్తయితే రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరే అవకాశం ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పట్టనట్టు వ్యవహరిస్తున్నది. ఆలేరు మండలంలో భూ సేకరణ చేపట్టి కాల్వ నిర్మించాల్సి ఉండగా, కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన నిధుల్లో జాప్యం కారణంగా పనులు ఆగిపోయాయి. దాంతో కాల్వ చివరి దశలో నిలిచిపోయింది. తాజాగా రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించి 2026లోగా అశ్వరావుపల్లి కాల్వ పనులను పూర్తి చేయాలని మరో రెండేండ్లకు గడువు పెంచారు.అశ్వరావుపల్లి ప్రధాన కుడి కాల్వ ఇలా..అశ్వరావుపల్లి డిస్ట్రిబ్యూటరీ ద్వారా ఆలేరు నియోజకవర్గలోని ఆలేరు, గుండాల మండలాలకు సాగు నీటిని అందించే విధంగా ప్రతిపాదించారు. జనగామ జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని ఆశ్వరావుపల్లిలో 0.74 టీఎంసీ సామర్థ్యంతో అశ్వరావుపల్లి జలాశయాన్ని నిర్మించారు. అక్కడి మెయిన్ రెగ్యులేటర్ వద్ద ప్రారంభమైన డిస్ట్రిబ్యూటరీ ప్రధాన కుడి కాల్వ ద్వారా 35.275 కిలోమీటర్ల ప్రవహించి ఆలేరు బిక్కేరు వాగులోకి గోదావరి జలాలను విడుదల చేస్తారు. అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుంచి ఖిలాషాపూర్, ఇబ్రహీంపురం, మాచారం, యశ్వంత్‌పూర్, జగానం జిల్లా కేంద్రంలోని నూతనంగా నిర్మించిన కలెక్టరేట్ సమీపం నుంచి కళ్లెం ప్రాంతానికి వస్తాయి. 34 కిలోమీటర్ల వద్ద గల శారాజీపేట నుంచి టంగుటూరు వెళ్లే దారిని తాకుతాయి. మరో 1.27 కిలోమీటర్లు ప్రవహించిన కాల్వ



సాయిగూడెం నుంచి కొల్లూరులోని బిక్కేరు వాగులోకి నీళ్లు వస్తాయి.80 శాతం పనులు పూర్తి..ఉమ్మడి వరంగల్ జిల్లాతోపాటు ఆలేరు ప్రాంతానికి సాగునీటిని అందించాలని 2006–07 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఆశ్వరావుపల్లి కాల్వను నిర్మించాలని భావించింది. కానీ కాల్వ తవ్వకాల్లో పురోగతి లేకపోవడంతోపాటు ఇంజినీరింగ్ డిజైన్ సరిగ్గా లేదన్న విమర్శలు స్థానికుల నుంచి వెల్లువెత్తాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సాగునీటిపై తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలతో ఆశ్వరావుపల్లి జలాశయాన్ని మరింత వేగవంతం చేయాలని నిర్ణయించారు. అందుకనుగుణంగా అశ్వరావుపల్లి ప్రధాన కుడి కాల్వ నిర్మాణానికి అప్పటికే పెరిగిన ధరలను దృష్టితో ఉంచుకుని రూ.138 కోట్ల నిధులు విడుదల చేశారు.స్టేషన్ ఘన్‌పూర్, జనగామ, ఆలేరు నియోజకవర్గాల్లో జరుగుతున్న కాల్వ పనులను దృష్టి లో ఉంచుకుని ఈ నిధులు మంజూరు చేశారు. అశ్వరావుపల్లి నుంచి ఆలేరుకు 35.275 కిలోమీటర్ల వరకు ప్రధాన కుడి కాల్వ పనులు 80 శాతం పూర్తయాయి. కాల్వ ఆధునీకరణ, పునర్నిర్మాణం, కాల్వ గట్ల పటిష్టత, అదనపు కట్ట వెడల్పు నిర్మాణం, పూడికతీత, స్ట్రక్చర్ల నిర్మాణం పనులు చివరి దశలో ఉన్నాయి. కిలోమీటర్ల కాల్వ వెడల్పు, మట్టి పనులు పనులు మొత్తం కాల్వ నిర్మాణంలో 70 స్ట్రక్చర్లకు గానూ అన్నీ నిర్మించారు.35.275 కిలోమీటర్ల కాల్వకు గానూ 20.275 కిలోమీటర్ల లైనింగ్ పనులు పూర్తయ్యాయి. మరో 10 కిలోమీటర్ల మేర పనులు పురోగతిలో ఉన్నాయి.జాతీయ రహదారి దాటేందుకు 14 కెనాల్ క్రాసింగ్‌లను నిర్మించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు నియోజకవర్గంలోని మొత్తం 590 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 499 ఎకరాల భూమిని అధికారులు సేకరించారు. మరో 91 ఎకరాల భూ సేకరణ చేపట్టాల్సి ఉంది. ఇందులో 85 ఎకరాలకు సంబంధించిన నిధులు మంజూరు కాగా, కలెక్టర్ ఖాతాలో జమయ్యాయి. ఆలేరు మండలంలోని కందిగడ్డతండాలో భూ సేకరణ జరగాల్సి ఉంది. 2026లో దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టాల్సిన పనులను పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇరిగేషన్ అధికారులకు ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. నిధుల మంజూరులో అలసత్వం వహించడంతో కాంట్రాక్టర్ పనుల్లో జాప్యం చేస్తున్నారు.అందుబాటులోకి వస్తే 15వేల ఎకరాలకు నీళ్లు అశ్వరావుపల్లి కుడి ప్రధాన కాల్వ పొడువు 34 కిలోమీటర్లు ఉండగా, మరో 1.275 కిలోమీటర్ మేర డిస్ట్రిబ్యూటరీ కాల్వను నిర్మాణం చేపట్టారు. రీచ్–3లో భాగంగా ఆలేరు నియోజకవర్గంలో 10 కిలోమీటర్లు మాత్రమే ప్రధాన కాల్వ ఉంటుంది. రీచ్–2లో భాగంగా 1.50 కిలోమీటర్ల కాల్వ పనులను విభజించారు. ప్రధాన కాల్వతో మొత్తం 10వేల ఎకరాలు, రీచ్–3లో భాగంగా నిర్మాణం చేపడుతున్న డిస్ట్రిబ్యూటరీ కాల్వ ద్వారా గుండాల మండలంలోని అనంతారం, వెల్మజాల వరకు మరో 5 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుంది. రెండు మండలాల్లో మొత్తం 13,154 ఎకరాలు సాగులోకి రాగా, మరో 1,846 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించారు.

# మున్సిపల్ 23వ వార్డులో పైలట్ ప్రాజెక్టుగా ఫ్యామిలీ డిజిటల్ ఫోటో కార్డు సర్వే





**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 3** : మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో ని అశోక్ నగర్, వాసవికాలనీ, సంతోష్ నగర్లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టును గురువారం చేపట్టారు. వార్డులో మున్సిపల్ అధికారులు 6 బృందాలుగా ఏర్పడి సర్వే నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కుటుంబంలో ఎంతమంది అందరి పేర్లు నమోదు, లేని వారిని తొలగిస్తూ ఉన్నారు. నూతనంగా కుటుంబ సభ్యులను, కొత్త కోడళ్లను చేర్చాలని అభ్యర్థిస్తున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్, డిఇఇ వెంకన్న, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ ఎండీ.జాఫర్, జెఎఓ ధనుంజయ, వార్డు కౌన్సిలర్ ఎండీ.ఇలియాస్ లు పాల్గొన్నారు.

# దూపహాడ్‌లో దుర్గామాతకు ప్రత్యేక పూజలు

## మాజీ సర్పంచ్ బిట్టు నాగేశ్వరావు దంపతులు

**పెన్‌పహాడ్ అక్టోబర్ 3 :( నవ భూమి ) :** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వైభవంగా దేవి నవరాత్రి వేడుకలు ప్రారంభం దేవి నవరాత్రి ఉత్సవాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైనాయి కార్యక్రమంలో భాగంగా. దుపహాడ్ లో దుర్గ భవాని దేవాలయంలో ఉత్సవ విగ్రహాలకు దేవాలయ నిర్మాణ కర్త మాజీ సర్పంచ్ 27 గడ్డిపల్లి మాజీ లిఫ్ట్ చైర్మన్ తెలంగాణ వికాస్ సమితి జిల్లా అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు స్వాతి దంపతులు దుర్గ భవాని ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు వేద పండితులచే ఘనంగా పూజలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో కీత సరోజినమ్మ, కొప్పోలు రంగమ్మ, మసనం పద్మ, చెరుకుపల్లి ధనలక్ష్మి, మల్లెపల్లి లింగమ్మ, పబ్బతి శంకరమ్మ, బొలిశెట్టి సత్యవతి ,పిన్నమనేని విజయ ,బిట్టు ధనమ్మ, కత్తి మహేష్, బిట్టు భరత్, ఆనందం రాజేష్, బిట్టు హరీష్ ,రేపల్లె గణేష్ ,శ్రీపాది నాగరాజు, బిట్టు నాగమల్లేశ్వరరావు, బిట్టు రాంబాబు, శ్రీపాది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి బతుకమ్మ సంబురాలు

**నేరేడుచర్ల, అక్టోబర్ 1 :** తెలంగాణ ఆడబిడ్డల అతిపెద్ద వేడుక బతుకుమ్మకు వేళ అయ్యింది. బుధవారం ఎంగిలిపువ్వుతో తొమ్మిది రోజుల పూల సంబురం ప్రారంభం కానున్నది. ఇక రోజూ ఊరూవాడ ఉయ్యాల పాటలు హోరెత్తనున్నాయి. తీరొక్క పూలను తెచ్చి, పేర్చి ఆడబిడ్డలు సంతోషంగా బతుకమ్మ ఆడనున్నారు. భాద్రపద బహుళ పంచమి మొదలుకుని మహాలయ అమావాస్య (పితృ అమావాస్య) వరకు ఆడబిడ్డలు బొడ్డెమ్మలు ఆడతారు. అనంతరం బతుకమ్మ పండుగ మొదలవుతుంది



# బాలత్రిపుర సుందరిదేవిగా దర్శనమిచ్చిన దుర్గామాత







**పెన్‌పహాడ్ అక్టోబర్ 3 :**మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వైభవంగా దేవి నవరాత్రి వేడుకలు ప్రారంభం అయినాయి దుర్గా పాత ఆలయ ల లో ప్రత్యేక హోమాలు, అబిషేకాలు దేవి నవరాత్రి ఉత్సవాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైనాయి కార్యక్రమంలో భాగంగా. దుపహాడ్ లో దుర్గ భవాని దేవాలయంలో ఉత్సవ విగ్రహాలకు దేవాలయ నిర్మాణ కర్త మాజీ సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు స్వాతి దంపతులు దుర్గ భవాని ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు వేద పండితులచే ఘనంగా పూజలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో కీత సరోజినమ్మ, కొప్పోలు రంగమ్మ, మసనం పద్మ, చెరుకుపల్లి ధనలక్ష్మి, మల్లెపల్లి లింగమ్మ, పబ్బతి శంకరమ్మ, బొలిశెట్టి సత్యవతి ,పిన్నమనేని విజయ ,బిట్టు ధనమ్మ, కత్తి మహేష్, బిట్టు భరత్, ఆనందం రాజేష్, బిట్టు హరీష్ ,రేపల్లె గణేష్ ,శ్రీపాది నాగరాజు, బిట్టు నాగమల్లేశ్వరరావు, బిట్టు రాంబాబు, శ్రీపాది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## కోవ్వొత్తులతో అమరులకు రైతుసంఘం నివాళ్లు

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 3:–** కేంద్రం తెచ్చిన రైతు వ్యతిరేక, నల్లచట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో లకిమ్ పూర్ ఘటనలో అమరులైన రైతులకు రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి కోవొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోరాట సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలన్నారు. అమరులైన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని అన్నారు. ఆ చట్టాలను పుర్తిగా రద్దు చేయాలన్నారు. హామీలు అమలు అయ్యేంత వరకు రైతు ఉద్యమాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, సత్యనారాయణరావు, గోవింద్రెడ్డి, కోటిరెడ్డి, రామకృష్ణ, రాజేష్, లింగా నాయక్, బాషా పాల్గొన్నారు.




# పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కో ఆప్షన్ మెంబర్‌గా ముక్తాల నరసింహ గౌడ్

## నరసింహ గౌడ్‌ని సన్మానిస్తున్న చైర్మన్ తడక రమేష్



**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 03 :** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో గురువారం పోచంపల్లి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కోఆప్షన్ మెంబర్ గా చౌటుప్పల్ కోర్టు న్యాయవాదిగా పనిచేస్తున్న మక్తల నరసింహ గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా నరసింహ గౌడ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ అభివృద్ధి కొరకు పూర్తిస్థాయిలో కృషి చేయడానికి ఉంటానని ఆయన తెలిపారు.

# ట్రాఫిక్‌కు ఇబ్బందికరంగా ఉన్న దుకాణాల సామాగ్రిని తొలగించిన పోలీసులు







**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 3:–** ట్రాఫిక్ కు ఇబ్బందికరంగా మిర్యాలగూడ పట్టణంలోనీ ప్రధాన రోడ్డు, మార్కెట్ రోడ్డు దుకాణాల ముందు రొడ్డుపైకి వచ్చి సామానులను ఒన్ టౌన్ పోలీసులు ఇన్స్పెక్టర్ కోట కరుణాకర్ పర్యవేక్షణలో గురువారం తొలగించారు. రోడ్డుకిరు వైపులా ముఖ్యంగా కూరగాయల మార్కెట్, గణేష్ మార్కెట్ రోడ్లపై ఎక్కువగా దుకాణదారులు వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా, పాదాచారులు నడవలేని స్థితిలో అడ్డదిడ్డంగా పెట్టడంతో గమనించిన పోలీసులు రంగంలోకి దిగి తీయించారు. దుకాణదారులు దుకాణంలో నే పెట్టుకోవాలని మళ్లీ ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.